**తెలంగాణ ప్రభుత్వము**

**సంక్షిప్తి**

యువజనాభ్యుదయం, పర్యాటక & సాంస్కృతిక శాఖ - తెలంగాణ రాష్ట్ర అవతరణ వారోత్సవాలు - తేది 1 జూన్ నుండి 7, 2015 వరకు రాష్ట్రమంతటా వైభవంగా సంబరాల నిర్వహణ - రాష్ట్రస్థాయి అవార్డుల ఎంపికకై కమిటీ నియామకం - ఉత్తర్వులు జారీ.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

యువజనాభ్యుదయం, పర్యాటక & సాంస్కృతిక (సాంస్కృతిక) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య: 323 తేది: 08-05-2015

పరిగణన:

1. ప్రభుత్వ మెమో సంఖ్య 135/సా./2015. తేది: 06-05-2015.
2. సంచాలకులు, సాంస్కృతిక శాఖవారి లేఖ సంఖ్య బి1/526/2015 తేది: 07-05-2015.

ఉత్తర్వు :

పై పరిగణనలోని లేఖ ద్వారా సంచాలకులవారు రాష్ట్ర స్థాయి పురస్కారాల ప్రదానమునకై వివిధ రంగాలలోని ప్రతిభావంతులను ఎంపిక చేయుటకై కమిటీని నియమించుటకై ప్రతిపాదనలను పంపినారు.

2. ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రభుత్వం ఈ క్రింద తెలిపినవిధంగా రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రదానానికై వివిధ రంగాలలోని ప్రతిభావంతులను ఎంపిక చేయుటకై కమిటీని ఈ క్రింది విధంగా నియమించడమైనది.

**ఎంపిక కమిటీ :**

| | | |
|---|---|---|
| సాంస్కృతిక & పర్యాటక శాఖ, మంత్రివర్యులు | - | అధ్యక్షులు |
| సాంస్కృతిక & పర్యాటక శాఖ, ప్రభుత్వ సలహాదారు | - | సభ్యులు |
| తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షులు | - | సభ్యులు |
| ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి | - | సభ్యులు |
| వివిధ రంగాలలో ప్రముఖులైన ఐదుగురు వ్యక్తులు | | |
| 1) శ్రీ చుక్కా రామయ్య | - | సభ్యులు |
| 2) ప్రొ॥ రవ్వా శ్రీహరి | - | సభ్యులు |
| 3) శ్రీమతి పద్మజా రెడ్డి | - | సభ్యులు |
| 4) శ్రీ బి. నరసింగ్ రావు | - | సభ్యులు |
| 5) డా॥ నందిని సిద్ధారెడ్డి | - | సభ్యులు |
| సంచాలకులు, సాంస్కృతిక శాఖ | - | కన్వీనర్ |

3. ఈ కమిటీ సభ్యులు ఈ క్రింద తెలిపిన రంగాలనుండి అవార్డులకై 50 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయవలసి వుంటుంది.

**రాష్ట్రస్థాయి అవార్డులు - రంగాలు**

1. ఉత్తమ రైతు
2. ఉత్తమ ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయురాలు
3. ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్త

4. ఉత్తమ ప్రభుత్వోద్యోగి / ప్రభుత్వోద్యోగిని
5. ఉత్తమ సామాజిక సేవకుడు/సేవకురాలు
6. ఉత్తమ వైద్యుడు / వైద్యురాలు
7. ఉత్తమ ఎన్.జి.ఓ
8. ఉత్తమ క్రీడాకారుడు / క్రీడాకారిణి
9. ఉత్తమ సాహితీవేత్త (కవి, రచయిత, పద్య, గద్య, వచన కవితారంగంలో ప్రసిద్ధుడు/ ప్రసిద్ధురాలు) (తెలుగు - ఉర్దూభాషల్లో)
10. ఉత్తమ కళాకారుడు / కళాకారిణి (చిత్రకారులు, శిల్పకారులు, సంగీతకారులు, గాయకులు, నాట్యకారులు)
11. ఉత్తమ వేద పండితుడు
12. ఉత్తమ అర్చకుడు
13. ఉత్తమ జర్నలిస్టు
14. ఉత్తమ మండలం
15. ఉత్తమ మునిసిపాలిటీ
16. ఉత్తమ గ్రామపంచాయితీ
17. ఉత్తమ న్యాయకోవిదులు
18. ఉత్తమ సైంటిస్ట్
19. ఉత్తమ ఎంటర్‌ప్రేనియర్ / పారిశ్రామికవేత్త

- **పైన పేర్కొనబడని ఇతర రంగాలలోని ప్రముఖులు**

4. ఎంపిక చేయబడిన ప్రతిభావంతులకు ఒక్కొక్కరికి రూ. 1,00,116 (రూపాయలు ఒక లక్షా, నూటపదహారు మాత్రమే) నగదు బహుమతితో పాటు శాలువా, ప్రశంసాపత్రం, జ్ఞాపికను బహూకరిస్తారు.

(తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గారి ఉత్తర్వుల మేరకు వారిపేరు మీదుగా జారీచేయడమైనది.)

**బి.పి. ఆచార్య,**
**ముఖ్య కార్యదర్శి (ప & సాం.)**

సంచాలకులు, సాంస్కృతికశాఖ, హైదరాబాద్
పై కమిటీ సభ్యులందరికీ
<u>ప్రతులు :</u>
పి.ఎ.ఓ., తెలంగాణ, హైదరాబాద్
డి.టి.ఎ., తెలంగాణ, హైదరాబాద్
వ్యక్తిగత కార్యదర్శి,
ముఖ్యమంత్రిగారి ముఖ్యకార్యదర్శి,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారి వ్యక్తిగత కార్యదర్శి
ప్రధాన పరిపాలనా (క్యాబినెట్) శాఖ

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారిణి